## క్లుప్తంగా

### బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యం



పాదయాత్ర చేస్తున్న మాజీ కలెక్టర్ విజయ్‌కుమార్

**అద్దంకి రూరల్:** బడుగు, బలహీన వర్గాల అభున్నతే లక్ష్యమని రిటైర్డు ఐఎఎస్ అధికారి జీఎస్ఆర్‌కేఆర్ విజయకుమార్ అన్నారు. బుధవారం అద్దంకి మండలంలో ఐక్యత విజయపథం ర్యాలీ నిర్వహించిన అనంతరం స్థానిక బంగ్లారోడ్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మాట్లాడారు. దళిత వర్గాలకు చెందిన వారికి వినూత్న రూపంలో నూతన విధానాన్ని తీసుకువచ్చేందుకు పాదయాత్ర చేస్తున్నట్లు వివరించారు. దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### 28న మండల పరిషత్ సమావేశం

**కారంచేడు:** ఈనెల 28న కారంచేడు మండల పరిషత్ సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ డి. విజయలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో ఉదయం 10 గంటలకు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

### రాయితీపై శనగ విత్తనాలు

**చినగంజాం:** మండలంలోని రైతులకు 40 శాతం రాయితీపై శనగ విత్తనాలు పంపిణీ చేస్తామని మండల వ్యవసాయాధికారి కె. భాస్కర్ అన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలన్నారు.

### 27న మెగా జాబ్ మేళా

**అద్దంకి రూరల్:** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్తంగా ఈనెల 27న అద్దంకిలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు బుధవారం జిల్లా అధికారి తమ్మజీరావు తెలిపారు. అద్దంకిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, బంగ్లా రోడ్, బలిజపాలెంలో ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పాల్గొంటారని తెలిపారు.

### పప్పుశనగ విత్తనాలకు రిజిస్ట్రేషన్

**బల్లికురవ:** రబీ సీజన్‌లో పంటసాగు చేసిన రైతులు పప్పుశనగ విత్తనాలకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయాధికారి ఎస్‌వీపీ కుమారి తెలిపారు. మండలానికి తొలి విడతగా 180 క్వింటాళ్లను కేటాయించారని అదనంగా 300 కింటాళ్లకు ప్రతిపాదనలు పంపామని చెప్పారు. 40 శాతం సబ్సిడీపై జేజీ, 11 కాక్ 2 రకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎకరాకు 40 కిలోల చెప్పున 5 ఎకరాల వరకు విత్తనాలు పంపిణీ చేస్తామని పంటసాగు చేసే రైతులు తక్షణమే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వివరించారు.

## మహాలక్ష్మీ నమోస్తుతే!

జిల్లా వ్యాప్తంగా దసరా సంబరాలు అంబరాన్ని తాకుతున్నాయి. బుధవారం అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు.



యద్దనపూడి: జాగర్లమూడిలో మహాలక్ష్మి అలంకరణలో ఉజ్జయినీ మహంకాళి అమ్మవారు




మార్టూరులోని కాకతీయనగర్‌లో కరెన్సీ నోట్లతో అలంకరించిన మహాలక్ష్మి దేవి



చీరాల పాపరాజుతోటలో సాయిబాబా మందిరంలో నవదుర్గాదేవి ప్రతిమలు



చినగంజాం: మహాలక్ష్మీదేవి అవతారంలో అమ్మవారు



చినగంజాంలో శ్రీవారి కళ్యాణ మహోత్సవం



వేటపాలెం మహాలక్ష్మిదేవి అలంకరణలో..



కారంచేడులో శ్రీమహాలక్ష్మీదేవి అలంకరణలో..



బల్లికురవ: చెన్నుపల్లిలో లలితాదేవిగా..



అద్దంకిలోని వేయి స్తంభాల గుడిలో లలితాత్రిపురసుందరీ దేవిగా..



ఇంకొల్లు: లలితా త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు



పర్చూరులో శ్రీ లక్ష్మీ దేవి అవతారంలో అమ్మవారు

# పథకాలతో ఆర్థిక చేయూత

**జె.పంగులూరు:** మండల పరిధిలోని కొండమంజులూరులో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సర్పంచ్ చొప్పరపు ప్రభాకర్, ఎంపీటీసీ సందిపోగు సుప్రియ రాంబాబు ఆధ్వర్యంలో జరిగింది. ఏపీ శాప్ నెట్‌చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణచైతన్య మాట్లాడుతూ పథకాలు నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా నాయకులు జంపాని రవి, ఎంపీపీ తేళ్ళ నాగమ్మ, యర్రం శ్రీనివాసరెడ్డి, రాయిణి వెంకటసుబ్బారావు, వెంకన్నబాబు, గ్రామ నాయకులు రాజా, కరణం ఆంజనేయులు, వందనం, వేణు, పూర్ణయ్య, వసంత పాల్గొన్నారు.



కొండమంజులూరులో లబ్ధిదారులకు బ్రోచర్ అందిస్తున్న కృష్ణ చైతన్య

**అద్దంకి రూరల్:** నియోజకవర్గంలోని అద్దంకి పట్టణం, పంగులూరు, బల్లికురవ మండలంలోని సోమవరప్పాడు గ్రామాలకు చెందిన ముగ్గురికి బుధవారం రూ. 3.28 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాచిన కృష్ణచైతన్య అందజేశారు. గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, కోటేశ్వరరావు, సంది రెడ్డి రమేష్, టి.నరేష్ పాల్గొన్నారు.

**వందేళ్ల చరిత్రతో మైలు రాయి**

**అద్దంకి:** వందేళ్ల చరిత్రలో జగనన్న భూ హక్కు భూ సురక్ష పథకం ఒక మైలు రాయిగా నిలిచిపోనుందని బాచిన కృష్ణ చైతన్య అన్నారు. బుధవారం ధర్మవరంలో నిర్వహించిన జగనన్న శాశ్వత భూ హక్కు, భూ సురక్ష పథకంలో భాగంగా హక్కు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ధర్మవరంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లీనిక్ శిలాఫలకాలను కృష్ణ చైతన్య ఆవిష్కరించారు. ఎంపీపీ అవిశన జ్యోతి, జ్యోతి హనుమంతరావు, గుజ్జుల జగన్ మోహన్‌రెడ్డి, అవిశన ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



ధర్మవరంలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న చైతన్య

# పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

**వేటపాలెం:** రాష్ట్రంలో పేదల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. పందిళ్లపల్లి సచివాలయం -2 పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రభుత్వ అందించిన లబ్ధిని వివరించారు. పల్లపోలు శ్రీనివాసరావు, కావూరి రమణ రెడ్డి, బొడ్డు సుబ్బారావు, రొండా భరత్ రెడ్డి, ఆవుల అశోక్, సాదు రాఘవ, పృథ్వీ చంద్రమోహన్, చెరుకూరి బల్నాయుడు, పిట్టు హనుమంతు రెడ్డి, గుత్తి మల్లయ్య, సజ్జా చంద్ర శేఖర్, లేళ్ల శ్రీధర్, కట్టా గంగయ్య, కట్టా జార్జి శ్యామేలు, కర్ణ లక్షారావు, పిన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, దంతం హనుమంతరావు, అందే కృష్ణ, కంచి సాంబిరెడ్డి, యారాజు శ్యామ్, నంగు రామి రెడ్డి, మద్దులూరి సీతామహాలక్ష్మి, వేటగిరి సంజీవరావు, షేక్ కజ్జి, కృష్ణ, పులి హరికృష్ణ, బంగారు జ్వాల, వాసిమల్ల బ్రదర్‌స, ఏపీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.



వేటపాలెం: కరపత్ర అందిస్తున్న కరణం వెంటేష్ బాబు

# జగనన్న ఆరోగ్య సురక్షతో భరోసా



చీరాల: రూ.4లక్షల చెక్కును వెంకటేష్‌కు అందిస్తున్న సజ్జ రుద్రమూర్తి



కొత్తూరులో జరిగిన వైద్య శిబిరంలో మాట్లాడుతున్న చైతన్య

**చీరాల టౌన్:** పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించడం జగనన్న ఆరోగ్య సురక్ష ఉద్దేశమని వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. సాల్మన్ సెంటర్ సచివాలయ పరిధిలో వైద్య పరీక్షలు చేశారు. పంచాయతీ భవన నిర్మాణానికి రూ.4 లక్షల చెక్కును సజ్జ రుద్రమూర్తి, కరణం వెంకటేష్‌కు అందించారు. ఎ.అంకాళరెడ్డి, జి.శ్రీనివాసరావు, కె.రమణారెడ్డి, బి.సాంబశివరావు, బిత్రా శ్రీను, బి.మురళి, మస్తాన్, వెంకటేశ్వరమ్మ, బి.జ్వాలా, బాలకోటి రెడ్డి, ప్రకాష్, పాల్గొన్నారు. మున్సిపాలిటీలోని ఎస్ఆర్అండ్ పీఎం హైస్కూల్లో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కమిషనర్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ జైసన్‌బాబు, కౌన్సిలర్లు బి.అనిల్, కె.అరుణ్, టి.అనిల్, ఎం.రాములు, బాలకృష్ణ పాల్గొన్నారు.

**వేటపాలెం:** దేశాయిపేట-2 సచివాలయం పరిధిలో వైద్య శిబిరం నిర్వహించారు. కరణం వెంకటేష్ పరిశీలించారు. తహసీల్దార్ అశోక్ వర్ధన్, రాష్ట్ర డాక్టర్ సెల్ కార్యదర్శి హైమా సుబ్బారావు, ప్రత్యేక అధికారి రాజా దెబోరా, ఈఓఆర్డీ రాజ్యలక్ష్మి, బొడ్డు సుబ్బారావు, లేళ్ల శ్రీధర్, కట్టా గంగయ్య, కట్టా జార్జ్ సామేలు, దంతం హను మంతరావు, కర్ణ లక్షరావు, ఆవుల అశోక్, జిడుగు మస్తాన్ పాల్గొన్నారు.

**అద్దంకి:** వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య ధర్మవరం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో హాజరయ్యారు. గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, నాయకులు, వైద్యులు, పాల్గొన్నారు.

**బల్లికురవ:** కొత్తూరు గ్రామంలో 301 మందికి మందులు పంపిణీ చేశారు. బాచిన కృష్ణ చైతన్య ప్రసంగించారు. బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, మండల పార్టీ అధ్యక్షుడు చింతలపేరయ్య. ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఐవీ సుబ్బారెడ్డి సర్పంచ్, ఎంపీటీసీ అంజమ్మ భాయి, జేసీఎస్ అధ్యక్షుడు టి. నరేష్, వైద్యాధికారులు రమీజ్ అహమ్మద్, వినీల్, రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# సాహితీ ధ్రువతార రావూరి భరద్వాజ

**చీరాల అర్బన్:** కాలాన్ని కన్నీళ్ళతో నింపి సాహిత్య సారస్వతాన్ని సృజించిన సాహితీ ధృవతార, అక్షర తపస్వి డాక్టర్ రావూరి భరద్వాజ అని సాహితీవేత్త, రిటైర్డు ప్రిన్సిపాల్ బత్తుల బ్రహ్మారెడ్డి అన్నారు. బుధవారం చీరాలలోని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో డాక్టర్ రావూరి భరద్వాజ 10 వ వర్ధంతి నిర్వహించారు. రావూరి భరద్వాజ సాహితీ సమితి అధ్యక్షుడు ఎ.నాగవీరభద్రాచారి మాట్లాడుతూ రావూరి భరద్వాజ రచించిన పాకుడురాళ్ళు నవలకు 2012 సంవత్సరంలో భారత ప్రభుత్వం అత్యున్నతమైన జ్ఞానపీఠ అవార్డును అందించిందన్నారు. అనంతరం సభలో సాహితీవేత్త, కధారచయిత వడలి రాధాకృష్ణకు డాక్టర్ రావూరి భరద్వాజ సాహితీ పురస్కారాన్ని అందించారు. డాక్టర్ పి.శివాంజనేయ ప్రసాద్, ఎంపీ రామారావు, మునీరుల్లాఖాన్, మువ్వల శివప్రసాద్, గుగ్గిలం మధుసూదనరావు, ఆదిమూలం ప్రభాకరరావు, ఎ.రామారావు. డి.బాపయ్య, పిచ్చయాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

### నలుగురు జూదరుల అరెస్ట్

**మార్టూరు:** మండల కేంద్రం మార్టూరులో బుధవారం రాత్రి పోలీసులు పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేశారు. ఎస్సై కె. కమలాకర్ వివరాల మేరకు.. గ్రామ పొలిమేరలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నారనే ముందస్తు సమాచారంతో ఎస్సై కమలాకర్ తమ బృందంతో దాడి చేశారు. నిందితుల వద్ద 27,200 రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

### జల్ జీవన్ మిషన్‌పై అవగాహన

**జె.పంగులూరు:** మండల పరిధిలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గుంటూరు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ పి. కిరణ్ ఆధ్వర్యంలో జల్ జీవన్ మిషన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వీడబ్లూఎస్‌సీ కమిటీ ఉద్దేశం, బ్యాంక్ అకౌంట్ ఓపినింగ్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ జేజేఎం ప్రాజెక్ట్ పాత్ర, జియో టాగింగ్ ఎలా చేయాలి తదితర అంశాలపై ప్రసంగించారు. ఎంపీడీఓ రామాంజనేయులు, పంచాయితీ రాజ్ ఏఈ రామ్‌కుమార్ పాల్గొన్నారు.

### దరఖాస్తుల ఆహ్వానం

**సంతమాగులూరు (అద్దంకి రూరల్):** మండలంలోని గ్రామాల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ల పోస్టులకు ఈ నెల 18 నుంచి 21 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సీహెచ్ కృష్ణ బుధవారం తెలిపారు. చవిటిపాలెం గ్రామ పంచాయతీలోని గురిజేపల్లి సచివాలయం పరిధిలోని 1, ఏల్చూరు -1 సచివాలయం పరిధిలో 1, సంతమాగులూరు -1 సచివాలయం పరిధిలో 1, సజ్జాపురం సచివాలయం పరిధిలో 1 కి అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

### రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

**అద్దంకి రూరల్:** ద్విచక్రవాహనంపై వెళుతున్న యువకుడిని లారీ ఢీ కొట్టటం తోయువకుడికి గాయాలైన సంఘటన బుధవారం రాత్రి అద్దంకి పట్టణంలో చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు... అద్దంకి కలవకూరు రోడ్డులోని వైఎస్సార్ అపార్ట్‌మెంటులో నివశిస్తున్న యువకుడు నాగుల భాను ద్విచక్రవాహనంపై ఇంటికి వెళుతుండగా కలవకూరు జంక్షన్‌వద్ద రోడ్డు దాడుతుండగా లారీ బైకును ఢీ కొట్టింది. అతన్ని అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



# అభివృద్ధి పనులకు అవరోధాలు వద్దు



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కరణం, అధికారులు

**చీరాల:** మున్సిపాలిటీలోని వార్డుల్లో చేస్తున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపాలిటీలోని మసీదు సెంటర్‌లో చేస్తున్న కల్వర్టు నిర్మాణ పనులను, 31 వార్డులో చేస్తున్న పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చీరాల మున్సిపాలిటీలని మోడల్ టౌన్‌గా రూపొందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ కార్యదర్శి వి.అమృతపాణి, పంచాయతీరాజ్ డీఈ శేషయ్య, మున్సిపల్ డీఈ ఐసయ్య, మున్సిపల్ ఏఈ కట్టా రవి, నాయకులు అనిల్ ఉన్నారు.

## సంక్షిప్తంగా

### రూ.75 వేలతో అమ్మవారికి అలంకారం

**చీరాల అర్బన్:** దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని పాపరాజు తోటలోని శ్రీకామాక్షి అమ్మవారి దేవాలయంలో అమ్మవారికి మహాలక్ష్మి దేవి అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. రూ.75 వేల కరెన్సీ నోట్లను అలంకరించారు.



ప్రత్యేక అలంకరణలో శ్రీకామాక్షి అమ్మవారు

### 208 మందికి వైద్య పరీక్షలు

**పర్చూరు (చినగంజాం):** మండలంలోని ఉప్పుటూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం 208 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు డాక్టర్ గౌతం, డాక్టర్ మైత్రేయి, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ శ్రావణి, కళ్ళ విభాగం వైద్యులు డాక్టర్ నాగరాజు వైద్య శిబిరంలో మందులు అందజేశారు. వి. ప్రద్యుమ్నకుమార్, ఈఓపీఆర్డీ ఏ. రామకృష్ణ, ఎంఈఓ వెంకటరామయ్య, పంచాయతీ కార్యదర్శి ఎస్. వెంకట సుబ్బారావు, ఉప్పుటూరు సర్పంచ్ యర్రాకుల తిరుమలేశ్వరరావు, ఎంపీటీసీ షేక్ కరిముల్లా పాల్గొన్నారు.

### మిరప తెగుళ్ల నివారణకు బీజామృతం

**కొడవలివారిపాలెం (కారంచేడు):** మిరప సాగులో బీజామృతం వినియోగిస్తే తెగుళ్ళను అరికట్టేలా దోహదపడుతుందని ప్రకృతి వ్యవసాయ దగ్గుబాడు యూనిట్ ఇన్‌చార్జ్ శివశంకర్ అన్నారు. బుధవారం కొడవలివారిపాలెంలో మిరప రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసీఆర్‌పీ ఎస్. కవిత, అర్చన, అనిల్, కోటేశ్వరమ్మ, రైతులు పాల్గొన్నారు.

### మౌలిక వసతుల కల్పనకు కృషి

**చీరాల టౌన్:** పంచాయతీల్లో మౌలిక వసతులు కల్పించి ప్రజలకు అన్నీ విధాలుగా అండగా నిలుస్తున్న ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమని వైఎస్సార్‌సీపీ రూరల్ పార్టీ అధ్యక్షుడు ఆసాది అంకాళరెడ్డి అన్నారు. బుధవారం కొత్తపాలెంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న మూడు సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. బక్కా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణాలు చేయాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణ మూర్తి, వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌లకు విన్నవించామన్నారు. బి.అద్దంకి రెడ్డి, బాబురెడ్డి, కొండలురెడ్డి, దేవేంద్ర, కొండలరెడ్డి, చంద్రమోహన్ ఉన్నారు.

### రీ సర్వేపై చైతన్యం చేయాలి

**చినగంజాం:** భూముల రీ సర్వేకు సంబంధించి రైతులను చైతన్యవంతులను చేయాలని, రీ సర్వేకు సహకరించేలా చూడాలని తహసీల్దార్ పి. పార్వతి అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో మాట్లాడారు.